# మంత్రపత్రాలు

— కలువకొలను సదానంద

పద్నాలుగేళ్ళు అరణ్యవాసం చేసిన శ్రీరాముడి కెక్కడిది ఈ సంబరం? అజ్ఞాతవాసం పూర్తి చెయ్యగలిగిన పాండవుల కెక్కడివీ ఈ ఆనందోత్సాహాలు? ఎన్నాళ్ళు!... ఎన్నేళ్ళు... సాటి-వారిలో కొంచెం మేటిగా వుండాలనుకున్న ప్రతివాడికి – గడిచిపోయిన ఒక్కో ఏడూ ఒక్కో మన్వంతరమే కదా? అలాంటివారిని శోభనం రాత్రిలా ఉవ్విళ్ళూరిస్తూ ఇప్పటికొచ్చి పడ్డాయి పంచాయత ఎన్నికలు!

పద్దెనిమిదేళ్ళు నిండిన ప్రతివాడూ యిప్పుడు కులదైవం. మొక్కితే వేల్పు వరమిస్తాడన్న అపప్రధ వున్నది కనుక, మొక్కులకు కొదవలేదు. అయితే గుళ్లో దేవుడిలాగా రాయికాదు గదా ఓటరు? వాడికి బుద్ధి జ్ఞానం వున్నాయి. ఓటు విలువ వాడికి తెలుసు! ఎంతమంది చేతులెత్తి మొక్కినా, ఓటుపడేది మాత్రం తనకు నచ్చిన ఏ ఒక్కడికి మాత్రమే! పోటీ చేస్తున్న అందరిలో ఎవడో ఒకడు పరమయోగ్యుడని తేల్చిపారేస్తుంది భారత ప్రజా హృదయం.

ఇన్నాళ్ళూ పొలం పుట్రా, ఆస్తి ఐశ్వర్యం సంపాయించుకుని, వ్యాపారంలో లక్షలకు లక్షలు పోగుజేసుకుని ఇప్పుడు తిరిగ్గా వీధులవెంట నడుస్తూ, తనకు ఓటియ్యమంటూ అన్నానికి ముఖం వాచిన వాడికంటే హీనంగా, దీనాతిదీనంగా అడుక్కుంటున్నాడు మంగపతి.

ఇంతకు ముందు రెండు దఫాలు పదవిరుచి మరిగిన రామస్వామి తన డాబు దర్పాలకు తాత్కాలికంగా తిలోదకాలిచ్చి వంగి వంగి దండాలు పెడుతూ, బతిమాలుతూ, కన్నీళ్ళు కార్చేస్తూ, గుండె బద్దలయ్యేలా వెక్కిళ్ళుపెట్టి ఏడుస్తూ, తనకు ఓటు వెయ్యకపోతే ఉరిపోసుకుంటానని కుండబద్దలుకొట్టి చెప్పుతూ గుమ్మాల వెంట పడ్డాడు. అతని సహధర్మచారిణి తనభర్త ప్రాణాలు కాపాడి తనకు పతిభిక్ష పెట్టవలసిందనీ, తన పసుపూ కుంకం నిలబెట్టవలసిందని ప్రాథేయపడుతూ, కుంకుమ బరిణె చేతబట్టుకుని ఇంటింటికి బయలుదేరింది.

వారం రోజుల్లో స్వాతంత్ర్యం రాబోతున్నదనగా వందేమాతరం అని అరిచి స్వాతంత్ర్య యోధుడనిపించుకుని, ఆ తరవాత ఈ ముప్ఫై ఏళ్ళూ ప్రజా ప్రభుత్వంలో కోరినవన్నీ సంపాయించుకుని కడుపులో చల్ల కదలకుండా వుంటున్న విస్సన్న కూడా మెడవంచి మోచేతులు పైకి మడిచాడు. "సాతంత్రం తెచ్చాను. ఊరు అభివృద్ధి చేశాను. రోడ్లు వేయించాను. కరెంటు దీపాలు వెలిగించాను. రైళ్ళూ బస్సులూ దిగుమతి చేయించాను. మీకు సేవచేసింది నేనే, ఇకముందు చేయగలిగిన వాణ్ణీ నేనే! నాకే ఓటు వేయండి!" అని నిర్మొహమాటంగా దబాయించటం మొదలెట్టాడు.




"నాకు- పద్ధెనిమిదిదేళ్ళు నిండాయి. ఓటర్స్‌లిస్టులో నా పేరూ వుంది. పదవిలో వుండే అర్హత నాకు మాత్రం లేదా?" పద్ధెనిమిదేళ్ళు నిండిన వారంతా ఒక్కతాటిమీద నిలబడితేచాలు, నేనే గెలిచిపోతాను," అంటూ, బి. కాం. ఫస్ట్ ఇయర్ చదువుకుంటున్న సత్యమూర్తి కూడా రంగంలో దూకాడు.

–ఇలా ఎవరికివారు తమ తమ విజయావకాశాలను త్రికరణ శుద్ధిగా ప్రచారం చేసుకుంటూ – ఒక పదిమంది ఆసాములుజాతరలో బిచ్చగాళ్లకుమల్లే ఊరుమీదపడి, పాపం, ఏ పాపమూ ఎరగని ప్రజల్ని ఉసురు పెట్టేశారు. అందరూ కరపత్రాలూ వేయించారు – మైకుల్లో కేకలు వేశారు – గోడలు ఖరాబు చేశారు – ఆకాశ వీధుల్లో బేనర్లు ఎగరేశారు.

రోడ్లు వేయిస్తామనీ, కరెంటు లాక్కొస్తామనీ, నూతులు తవ్విస్తామనీ, ఆస్పత్రులు కట్టిస్తామనీ, మురుగుదొడ్లు నిర్మిస్తామనీ, స్వర్గాన్ని నేలకు దించుతామనీ ప్రతి అభ్యర్థి ప్రమాణాలు చేశారు. కొందరైతే పన్నులు రద్దుచేస్తామనీ, ఇళ్ళు లేనివారికి ఇళ్ళు కట్టిస్తామనీ, షైరోడ్డు పొడుగునా వున్నజాగాను ప్రభుత్వంనుంచి లాక్కుని, అంగళ్ళు పెట్టుకోవటానికి బీదవాళ్ళందరికి పంచేస్తామనీ – ఏవేవో వాగ్దానాల అమృత వర్షం కురిపించారు.

ఇందరిలోనూ ప్రజలనోళ్ళల్లో ఎక్కువగా నానింది జయరాం పేరే! జయరాంకు అంతో యింతో మంచి పేరుంది. ఏదైనా మంచి పనులు చెయ్యగలడన్న




# ధర్మపథం | ఆత్మశాంతి

ప్రతీ వ్యక్తి తన జీవితం ఎలాటి చీకూ, చింతా లేకుండా గడచి పోవాలనే కోరుతూ ఉంటాడు. దీనికి డబ్బుతో నిమిత్తం లేదు. ధనం లేనివాడికే అన్ని చిక్కులూ ఉంటాయనీ ఉన్నవాడు నిర్విచారంగా ఉంటాడనీ అనుకోడానికి వీలు లేదు. ఈ విధంగానే జీవితం ప్రశాంతంగానే ముగియాలని కోరుకొంటారు. ప్రాణావసాన సమయంలో మనస్సులో- ఎలాంటి కోరిక గాని, చింత గాని ఉండ కూడదనీ, అందుకోసం ఆప్త బంధువులు "ఏమి కోరిక ఉన్నది?" అని అడిగి ఆ వ్యక్తి కోరిక తీర్చడానికి ప్రయత్నిస్తారు. లేదా హామి యిచ్చి మనస్సుకు కొంత తృప్తిని కలిగిస్తారు. కోరికతోనూ, విచారంతోనూ వ్యక్తి మరణిస్తే ఆతని ఆత్మకు శాంతి ఉండదు.

దీనికొక యథార్థ విషయాన్ని ఉదహరిస్తాను. ఒక గొప్ప జమిందారుగారి ఆస్థానంలో ఒక విద్వాంసుడు ఉండేవాడు. విద్వాంసులు ప్రభువులకు అభిమాన పాత్రులయినా, వారి ఆర్థిక పరిస్థితి అంతంతగానే వుంటుంది. ఇది అందరికీ తెలిసిన విషయమే! ఆ పండితునికి దినం గడవడమే చాలా కష్టంగా ఉండేది. ఆ ప్రభువుకు దేవునిపయి, జపాలపయి నమ్మకం వున్నది. తనకు కలిగిన ఏదో చికాకును తొలగించు కోడానికి ఆయన తగిన వారిచేత జపం చేయించాలని సంకల్పించాడు. ఆయన ఆదేశాన్ని అనుసరించి, ఆయన కార్య దర్శి ఆ పండితుని వద్దకు వచ్చి ప్రభువు కోరికను తెలియ జేశాడు. తగిన పారితోషికం ప్రతి నెలా లభిస్తుందని చెప్పాడు. ఆ విద్వాంసుడు పరమానంద భరితుడై దీక్షతో జపం ప్రారంభించాడు. నెల్లాళ్లయాక- డబ్బుకోసం ఎదురు చూశాడు. డబ్బు రాలేదు. రాక ఏమవుతుంది? అనే ధీమా తో ఆరు నెలలు జపం సాగించాడు. డబ్బు రాలేదు. జమిందారు దీనిని విస్మరించి ఉండాలి. ఆయనను ఎవ్వరు హెచ్చరించ గలరు? ఆ పండితునికి ఋణ భారం ఎక్కువ అయింది. జబ్బు పడి, అవసాన దశవచ్చింది. తనకు డబ్బు రాలేదనీ, కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుందో అనీ కలత పాటు ఎక్కువ అయింది. "ఇంకా డబ్బు రాలేదా?" అనే కలవరింత! ఆ కోరికతో ప్రాణం పోతే అతని ఆత్మకు శాంతి ఉండదని, ఆలోచించి సన్నిహితులలో ఒకడు ఒక రూపాయి బిళ్ల అతని చేతిలో ఉంచుతూ "కలత పడకండి. జమిందారుగారు బ్యాంకికి మనిషిని పంపారు. గంటలో డబ్బు వస్తుంది, అయిదు నూట పదహార్లు! మీకు నమ్మిక కోసం ముందుగా మనిషి చేత ఈ రూపాయి పంపారు" అని మెల్లగా అర్థమయేటట్లు చెప్పాడు. ఆయన తృప్తిగా తల ఊచాడు. మరి కొంచెం సేపటి లోనే ఆయన శరీరం చాలించాడు నిర్విచారంగా.

—బులుసు వేంకట రమణయ్య

నమ్మకం అందరికీ వుంది. మొదటినుంచ ప్రజలతో కలిసి మెలిసీ వుంటున్నవాడు అతనే. కనక, జయరాం తప్పక గెలుస్తాడన్నమాట బాగా వ్యాపించి పోయింది.

పోలింగు దగ్గిర పడేకొద్దీ ఎన్నికల హంగామా ఎక్కువైపోయింది అందరి ఆగడాలూ హద్దులు దాటాయి. రామస్వామైతే ఓటర్ల కాళ్లుకూడా పట్టుకుంటున్నాడన్న వదంతి వ్యాప్తిలోకి వచ్చింది. ఇక మంగపతి సరేసరి - ఆపిల్ పండులా వుండే

మనిషి ఎండావానా, పగలూ రాత్రీ, సిగ్గూ ఎగ్గూ ఏమి తెలియకండా వీరవిహారంచేసి, ఎండిపోయిన వంకాయలా తయారయ్యాడు. తన స్వంత సినిమా హాలులో మూడురోజుల పొడుగునా టిక్కెట్టు లేకుండా సినిమా చూపించాడు పోలింగు ముందురోజు రాత్రి కొన్ని ప్రాంతాల్లో - పీనుగులు సైతం లేచి కూర్చునే మంత్రించిన కాగితాలు కొన్నిటిని పంచిపెట్టారని ఆనోటా ఈ నోటా చెప్పుకున్నారు. అందుకు దాఖలాగా - తాగి తూలేవాళ్ళు ఆ రాత్రి ఎక్కువగానే కనిపించారు

అయినా జయరాంకు ఏ ఢోకాలేదన్నారు వేగులవాళ్ళు.

పోలింగురోజున మంగపతి ఏర్పాటు చేసిన వ్యాన్లు, ట్రాక్టర్లూ ఓటర్లకు ఎనలేని సేవ చేశాయి.

పోలింగు ముగిసింది

ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి అర్థరాత్రి దాటింది.

నూట పదకొండు ఓట్లు దాటనివాళ్ళు ఎనమండుగురు. ప్రజల అంచనా ప్రకారం జయరాంకు ఎక్కువ ఓట్లు వచ్చాయి అయితే వంద ఓట్ల మెజారిటీతో మంగపతి గెలిచాడు ఎన్నికల ఫలితాలకోసం ఆ రాత్రిపూట గుమిగూడిన ఓటర్ల సంఖ్య చిన్నది. ఏది ఏమైతే మనకేమని గుర్రుపెట్టి నిద్రపోతున్న ఓటర్ల సంఖ్య చాలా పెద్దది

ఎవడో ఒకడు పరమయోగ్యుడని తేల్చి పారేస్తుంది - భారత ప్రజాహృదయం' □